ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 17.01.2025 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిధి బృందం ఈరోజు సింగపూర్ సాంకేతిక విద్యా సంస్థతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

2. దేశ వ్యాప్తంగా టెలికమ్ సర్వీస్ లను బలోపేతం చేసేందుకు సంచార్ సాథీ మొబైల్ యాప్, జాతీయ బ్రాడ్ బ్యాండ్ మిషన్ మొదలైన పలు వ్యవస్థలను ఈరోజు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా ప్రారంభించారు.

3. రాష్ట్రంలో ఎక్కడైనా నూరు శాతం పంట రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా రాజీనామా చేస్తా రని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు.

4. విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ పునరుద్దరణకు 11 వేల 440 కోట్ల రూపాయల ప్యాకేజికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదం తెలిపింది.

**CM:**

సింగపూర్ లో నేటి నుండి మూడు రోజుల పాటు పర్యటిస్తోన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆ దేశ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణణ్ తో సమావేశమయ్యారు. మౌలిక వసతుల అభివృద్ధి, నీటి యాజమాన్యం, టూరిజం, విద్యా, నైపుణ్యాభివృద్ధి మొదలైన రంగాల్లో దీర్ఘకాలిక భాగస్వామ్యంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ప్రతినిధి బృందం పాల్గొంది. ఈ సమావేశాల్లో ఆ దేశ సాంకేతిక

విద్యా సంస్థతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ ప్రతినిధి బృంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, తదితరులు ఉన్నారు.

**PN**

**TELECOM:**

తెలంగాణలో టెలికాం సేవలను మరింత విస్తరించి , పటిష్టం చేసే దిశగా కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ రోజు పలు సేవలను ప్రారంభించారు. ఢిల్లీ నుం చి వర్చువల్ గా జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నుంచి టెలికాం స్పెషల్ డైరెక్టర్ జనరల్ ప్రశంత్ R పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింధియా మాట్లాడుతూ ... జాతీయ బ్రాడ్ బ్యాండ్ మిషన్ 2.0 రానున్న రోజుల్లో దేశ సాధికారతకు దోహదం చేస్తుందనీ చెప్పారు ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఇదొక గొప్పముందడుగని అన్నారు. ఈ కార్యక్రంమలో సంచార్ సాథీ మొబైల్ ఆప్, నేషనల్ బ్రాడ్ బ్యాండ్ మిషన్ 2.0 , డిజిటల్ భారత్ నిధి కింద ఇంట్రా సర్కిల్ 4G సేవలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రారంభించారు. సంచార్ సాథీ మొబైల్ యాప్ మోసాలకు గురి కాకుండా ఉండేలా వినియోగదారులకు ఉపకరిస్తుందని టెలికాం స్పెషల్ డైరెక్టర్ జనరల్ ప్రశంత్ R పాటిల్ పేర్కొన్నారు. సర్కిళ్ల మధ్య అనుసంధానికి టెలికం మంత్రిత్వ శాఖ తీసుకుంటున్న చర్యలను డిప్యూటి డైరెక్టర్ జనరల్ పై శ్రీనివాసరావు వివరించారు.

**సౌండ్ బైట్ ... శ్రీనివాస రావు**

**MSL**

**తారక రామారావు**

రాష్ట్రంలో ఎక్కడైనా నూరు శాతం పంట రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. ఈరోజు రంగారెడ్డి జిల్లా, షాబాద్ లో జరిగిన రైతు మహాధర్నాలో పాల్గొన్న తారక రామారావు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ

రాష్ట్రాన్ని తానే అభివృద్ధి చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో ఇప్పటి వరకు అర గ్యారెంటీ మాత్రమే నెరవేరిందన్నారు. రాష్ట్రంలో రైతులు , మహిళలతో సహా అందరినీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు.

**పిటిసి, రంగారెడ్డి జిల్లా**

**కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శంక ర్ ప ల్లి మున్సిపాలిటీ పరిధిలో 32.47 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే నీటి సరఫరా అభివృద్ధి పథకం పనులకు ఈరోజు ఆయన శంకుస్థాపన చేశారు. కేంద్రం నుంచి దక్కాల్సిన నిధులను ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేయబోదని చెప్పారు. గత ప్రభుత్వాలు కేంద్రంతో విభేదించడం వల్లే ధనిక రాష్ట్రమైన తెలంగాణ అప్పుల్లో చిక్కుకుందన్నారు.

పిటిసి, రంగారెడ్డి

**T-JUDA:**

తెలంగాణ జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధులు ఈరోజు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో సమావేశమయ్యారు. స్టైఫండ్లు, స్కాలర్ షిప్ లు, వేతనాల చెల్లింపులు ఆలస్యం కావడంపై వారు మంత్రితో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నప్పటికీ స్టైఫండ్ చెల్లింపులు ఆలస్యం కావడంపై మంత్రి అధికారులను ప్రశ్నించారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్టైఫండ్ మొత్తాన్ని పెంచాలని జూనియర్ డాక్టర్ల సంఘం మంత్రిని కోరింది. కాంట్రాక్ట్ అసిస్టెంట్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల జీతాల చెల్లింపులు జాప్యంపై కూడా డాక్టర్లు ప్రస్తావించారు. సమస్యను

వెంటనే పరిష్కరిస్తామని ప్రతినిధి బృందానికి మంత్రి హామీ ఇచ్చినట్లు జూనియర్ డాక్టర్ల సంఘం తెలిపింది.

**PN**

**CENTRE FOOD:**

ధరల పెరుగుదలను నియంత్రించి వివిధ వస్తువులను వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చేందుకు నిత్యావసర వస్తువుల ధరలను కేంద్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. నిత్యావసర వస్తువులను వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని కేంద్ర వినియోగదారుల, వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణి మంత్రిత్వ శాఖ పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ధాన్యాలు, ఉల్లిగడ్డల ధరలు ఈ సంవత్సరం పెరుగుతాయని అంచనా వేస్తున్నట్లు  వివరించింది.

**NSD**

**STEEL PLANT:**

ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నంలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ పునరుద్దరణ కోసం 11 వేల 440 కోట్ల రూపాయల ప్యాకేజికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో వెల్లడించారు. దేశ ఉక్కు రంగంలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ముఖ్యమైనదని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. దీని వల్ల ఆ సంస్థ ఉద్యోగులు, సంస్థతో సంబంధం ఉన్న ఇతరులు లబ్ది పొందుతారని పేర్కొన్నారు.

**NSD**

**పంచాయితీ కార్యదర్శులు**

నల్లగొండ జిల్లాలో  99మంది పంచాయితీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్  చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు జారీ చేసారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా దీర్ఘకాలం విధులకు

గైర్హాజరైన పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. క్రమశిక్షణ చర్యలలో భాగంగా 99 మంది కార్యదర్శులు సస్పెన్షన్ కు గురయ్యేవారనీ, కానీ మానవత దృక్పథంతో సస్పెండ్ చేయకుండా సర్వీస్ బ్రేక్ తో విధులలోకి తీసుకోవడం జరిగిందనీ కలెక్టర్ వివరించారు.

పిటిసి, నల్గొండ

**భూముల పరిశీలన**

సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. సదాశివనగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్ కార్డుల సర్వే , ఇందిరమ్మ ఇండ్ల సర్వేలపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు . సంక్షేమ పథకాల సర్వే వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబ వివరాలను సర్వే చేసిన తీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సదాశివనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
పిటిసి, కామారెడ్డి

**జాతీయ కవి సమ్మేళనం**

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఏటా నిర్వహించే సర్వ భాషా కవి సమ్మేళనంలో ఈరోజు ప్రముఖ కవులు , కవయిత్రులు పాల్గొన్నారు. జాతీయ సమైక్యత , భాషా సామరస్యాలకు ప్రతీకగా జరిగే ఈ కార్యక్రమం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈనెల 25 రాత్రి 10 గంటలకు ప్రసారం అవుతుంది. 22 భారతీయ భాషల్లో ప్రముఖ కవులు ఒకే వేదికపైకి వచ్చి తమ కవితాగానం వినిపిస్తారు. ఆ కవితలను హిందీ లోకి అనువదించి వినిపిస్తారు. ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ భాష ల్లో సంబంధిత ఆకాశవాణి కేంద్రాలు ప్రసారం చేస్తాయి. హైదరాబాద్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ హరిసింగ్, ప్రాంతీయ వార్తా విభాగాధిపతి శ్రీనివాస

మహేష్, కార్యక్రమ అధిపతి రమేష్ సుంకసారి , కార్యక్రమ నిర్వాహకులు శ్రీహరి పాల్గొన్నారు. ప్రముఖ కవులు ఏనుగు నరసింహారెడ్డి , కొలకలూరి ఇనాక్, యాకూబ్, అమ్మంగి వేణుగోపాల్, మామిడి హరికృష్ణ , నందినీ సిద్ధారెడ్డి , R అనంత పద్మనాభరావు , దర్భశయనం శ్రీనివాసాచార్యులు, ప్రముఖ కవయిత్రులు చిల్లర భవానీ దేవి , మహెజబీన్ సహా పలువురు కవులు, కవయిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**--------MSL**

**నిర్మల సీతారామన్**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ని delhi లో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ ఈరోజు సమావేశమయ్యారు. ప్రభుత్వ ఆర్థిక మంత్రిగా ఆమె తీసుకుంటున్న అనేక నిర్ణయాల వల్ల దేశంలో పారిశ్రామిక అభివృద్ధి ,పట్టణాభివృద్ధి, గ్రామీణ అభివృద్ధి , మౌలిక సదుపాయాల రంగంలో రైల్వేలు జాతీయ రహదారులు గణనీయంగా రాణించాయని వారు పేర్కొన్నారు.

పిఎన్

**INTER:**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించిన ఫీజును ఇప్పటికీ చెల్లించని విద్యార్థులు.. 2 వేల 500 రూపాయల ఆలస్య రుసుం తో ఈనెల 25వ తేదీ వరకు చెల్లించేందుకు ఇంటర్మీడియేట్ బోర్డు అవకాశం కల్పించింది. ఇంటర్ రెగ్యులర్ , వొకేషనల్ విద్యార్థులతో పాటు ప్రయివేటు విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోర్డు సూచించింది.

**PN**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 17TH JAN, 2025**
**SDP:HR (Released at 16:35) PAGE NO: 01**

**T-JUDA:** Telangana Junior Doctors Association (T-JUDA) members met with State Minister for Health Damodar Raja Narasimha him to address issues related to

stipends, scholarships, and salary delays. During the meeting, the Health Minister expressed concern over delays in stipend payments despite clear government orders. He assured the representatives that immediate measures would be taken to rectify the situation. In addition, T-JUDA submitted a formal request for a hike in stipend, which the Minister agreed to forward to the Secretary Health for further consideration and necessary action. The junior doctors also drew attention to the delayed salary payments for contract Assistant and Associate Professors. A formal representation was submitted, and the Minister assured the delegation that the issue would also be resolved without delay, they said. PN 11

**CM:** Chief Minister Revanth Reddy and his delegation had wide-ranging discussions with Singapore Minister for Foreign Affairs Vivian Balakrishnan on the first day of his three-day visit to the island nation. The Chief Minister focused on forging broad, long-term partnerships covering infrastructure development, energy, sustainable green energy initiatives, water management, river rejuvenation, tourism, education and skills development, IT parks, and more. Industries Minister D. Sridhar Babu, who is part of the delegation, said a state Memorandum of Understanding (MoU) was signed with the Institute of Technical Education (ITE). The agreement was formalised in the presence of Chief Minister and Special Chief Secretary of IT and Industries Jayesh Ranjan. PN 10

**SKILL SPRINT:** Hardware prototyping centre T-Works and Young India Skills University will jointly offer an internship programme named ‘Skill Sprint’ to enhance skills of students and unemployed youth as well as to bridge the gap between academia and industry. Unveiling a poster of programme at Secretariat yesterday State Minister for IT Sridhar Babu said the government is committed to transforming Telangana into a hub of skilled human resources. He said by narrowing the gap between educational institutions and industries, the government is working towards equipping State’s youth with job-ready skills tailored to industry requirements. T-Works CEO Tanikella Joginder and Young India Skills University In-Charge Registrar Chaman Mehta participated. PN 10

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 17TH JAN, 2025**

**SDP:HR (Released at 16:41) PAGE NO: 02**

**SPORTS AWARD**:President Droupadi Murmu conferred the National Sports Awards 2024 at Rashtrapati Bhavan in New Delhi today. World Chess Champion D. Gukesh, double medalist at the Paris Olympics Manu Bhaker, Men's Hockey Team Captain Harmanpreet Singh, and gold medalist at the Paris Paralympics Praveen Kumar were honoured with the prestigious Major Dhyan Chand Khel Ratna Award. The award is given for the spectacular and most outstanding

performance in the field of sports by a sportsperson over the past four years. Para-Shooting coach Subhash Rana, Shooting coach Deepali Deshpande, Hockey coach Sandeep Sangwan, Badminton coach S Muralidharan and Football coach Armando Agnelo Colaco were presented Dronacharya Award. The Arjuna Award was given to 32 Sportspersons including two from two Telugu states. Ms. Jeevanji Deepthi of Telangana was awarded with Arjun award for her exceptional achievements in Para-Athletics. She hails from Kalleda village of Warangal district. From Andhra Pradesh Visakhapatnam's Jyothi Yarraji, has been selected for the prestigious Arjuna Award. NSD/DESK 15

**KAUSHIK REDDY:** The Hyderabad police today questioned BRS MLA Padi Kaushik Reddy for over an hour in connection with a case registered against him for preventing Banjara Hills Inspector KM Raghavendra from discharging his duty and creating ruckus at the police station a few weeks ago. Speaking to media persons after appearing before the police, Reddy alleged that Congress government was foisting false cases against BRS leaders for questioning the inordinate delay in implementing guarantees promised to people during the Assembly elections. He informed that he responded to 32 questions posed by police during questioning.PN8

**INTER:** The Telangana Board of Intermediate Education today extended the last date to pay fee for the Intermediate Public Exams March 2025 with a late fee of 2,500 rupees up to January 25. All first and second intermediate students belonging to regular and vocational streams, along with private candidates (once failed), can utilise the opportunity and pay the exam fee till the extended date. The Board extended the exam fee payment deadline as State government recently kept the order mandating fire NoC for junior colleges operating in mixed occupancy buildings (commercial and college) in abeyance for the academic year 2024-25.PN8



**TELECOM:** Union Communications Minister Jyothiraditya Scindhia today virtually launched Sanchar Saathi mobile app, National Broadband Mission 2.0 and Intra Circle Roaming at Digital Bharat Nidhi for strengthening telecom services across the Country. These services will benefit Left Wing affected areas in Telangana. Speaking on the occasion, Union Minister said NBD 2.0 will help empowerment of country in the coming days thus taking towards Atmanirbhar Bharat. Telecom Director General Prashant R Patil informed media that Sanchar Saathi Mobile app will immensely help consumers especially by preventing frauds

and protecting themselves from fraudsters. He also said NBM 2.0 will enhance connectivity in rural areas. **(Sound Byte- Prashant R Patil- English and Hindi)** Dy Director General Telcom, Y Srinivas Rao explained how initiatives taken by telecom ministry helped improving inter-circle connectivity. (Sound **Byte- Y Srinivas Rao-Telugu)------MSL 13**

**STEEL PLANT:** Cabinet Committee on Economic Affairs, CCEA has approved 11 thousand 440 crore rupees revival package for Rashtriya Ispat Nigam Limited (RINL) in Visakhapatnam in Andhra Pradesh. Information and broadcasting Minister Ashwini Vaishnaw told media in New Delhi, the revival package was cleared in yesterday's cabinet meeting. He said, RINL is an important company in the country's steel sector. Vaishnaw said with the help of this package, all the employees of RINL as well as all the people connected with the economic activities of RINL will be immensely benefited. NSD 8

**CENTRE-FOOD:** The Centre is closely monitoring the prices and availability of essential food commodities to ensure affordability for consumers and to maintain stable prices. Union Ministry of Consumer Affairs, Food and Public Distribution said that several measures have been taken by the government, such as incentivizing domestic production to ensure the availability and affordability of essential food commodities. The Ministry informed that the production of pulses and onions in this financial year is estimated to increase compared to the last financial year. It said that toor production is estimated to be over 35 lakh metric tonnes, which is 2.5 percent higher than last year's production. NSD 9



**CABLE OPERATOR:** The Ministry of Information and Broadcasting has today issued a notification amending the Cable Television Network Rules, 1994 to streamline the Local Cable Operator registration process. The registrations of Local Cable Operator (LCO) will be conducted entirely online from today. The Ministry said, the registration certificates will be issued in real-time upon successful verification of applicant details. The Validity of LCO registration has also increased to a period of five years throughout the territory of the country. NSD

**HEADLINES**

1. On the first day of his three-day visit to Singapore by the Chief minister, State government signs MoU with Singapore Institute of Technical Education.

2. Union Communications Minister Jyothiraditya Scindhia launches Sanchar Saathi mobile app, National Broadband Mission 2.0 and Intra Circle Roaming at Digital Bharat Nidhi for strengthening telecom services across the Country.
3. Union Cabinet approves 11 thousand 440 crore rupees revival package for Rashtriya Ispat Nigam Limited (RINL) in Visakhapatnam in Andhra Pradesh.
4. President Droupadi Murmu conferred the National Sports Awards 2024 at Rashtrapati Bhavan in New Delhi today

**ORDER**

CM – TELECOM – STEEL PLANT – T JUDA –-

**BREAK**

CENTRE FOOD – SKILLS SPRINT – SPORTS AWARD – CABLE OPERATER KAUSHIK REDDY – INTER - OTHER ITEMS IF ANY...